01–04–2022,
బెంజి సర్కిల్, విజయవాడ.

డాక్టర్ వైయస్సార్ తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్.

డాక్టర్ వైయస్సార్ తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవల్లో భాగంగా అధునాతన వసతులతో కూడిన 500 ఎయిర్ కండిషన్డ్ వాహనాలను బెంజి సర్కిల్‌లో జెండా ఊపి ప్రారంభించిన సీఎం శ్రీ వైయస్.జగన్.

తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ ఎయిర్ కండిషన్డ్ వాహనాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి

ఈ సందర్భంగా సీఎం శ్రీ వైయస్.జగన్ ఏమన్నారంటే....:

ఈ రోజు దేవుడి దయతో మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. దాదాపుగా 500 కొత్త ఎయిర్ కండిషన్డ్ వాహనాలను రాష్ట్రం నలుమూలలకూ ఈ రోజు పంపుతున్నాం. ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు మంచి జరగాలని మొట్టమొదట నుంచి ఈ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. చెల్లెమ్మలకు తోడుగా ఉండేందుకు, ఆ చెల్లెమ్మలు గర్భం దాల్చిన వెంటనే వారికి అండగా ఉంటూ.. రకరకాల కార్యక్రమాలు చేస్తున్నాం. అందులో భాగంగానే గర్భవతి అయిన చెల్లెమ్మ 108 కి ఫోన్ చేసిన వెంటనే వాహనం అక్కడికి వచ్చి ఆసుపత్రికి తీసుకెళ్లడమే కాకుండా నాణ్యమైన సేవలు ఆస్పత్రిలో అందించి, డబ్ల్యూహెచ్ఓ, జీఎంపీ ప్రమాణాలు కలిగిన మందులు కూడా వారి చేతిలో పెడుతున్నాం. ఇంటికి వెళ్లేటప్పుడు విశ్రాంతి తీసుకోవడానికి, వారు ఇబ్బంది పడకుండా ఉండేందుకు, సిజేరియన్ అయితే రూ.3వేలు, సహజ ప్రసవం అయితే రూ.5వేలు ఆరోగ్యఆసరా కింద విశ్రాంతి సమయంలో కూడా తోడుగా ఉండేందుకు ఈ మొత్తాన్ని చెల్లెమ్మ చేతిలో పెట్టి.. ఆమెను ఈ తల్లీబిడ్డ ఎయిర్ కండిషన్డు వాహనంలోనే ఇంటివరకు పంపించి, వారికి అన్నిరకాలుగా తోడుగా ఉండే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం.

గతంలో ఎలాంటి పరిస్థితి ఉండేదో మనమంతా చూశాం. అరకొరగా ఉండే వాహనాలు, అదీ ఒక్కొక్కసారి అందుబాటులో లేని పరిస్థితి ఉండేది. ఉన్నవాటిలో కూడా వసతులు సరిగా లేని పరిస్థితుల నుంచి పూర్తిగా మెరుగైన పరిస్థితుల్లోకి తీసుకువస్తున్నాం. 104, 108 వాహనాలతో పాటు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను నాడు–నేడు పనులతో మెరుగుపర్చడంతో పాటు  మొత్తం ఆస్పత్రి వ్యవస్థల రూపురేఖలు మార్చుతున్నాం. వీటన్నింటితో అక్కచెల్లెమ్మలకు ఇంకా మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నాను.

దేవుడు ఇంకా మంచి చేసే అవకాశం ఇవ్వాలని మనసారా కోరుకుంటూ... అక్కచెల్లెమ్మలకు ఇంకా మంచి జరగాలని ఆరాటపడుతూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నానని సీఎం శ్రీ వైయస్.జగన్ తన ప్రసంగం ముగించారు.

అనంతరం బెంజిసర్కిల్‌లో డాక్టర్ వైయస్సార్ తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలలో భాగంగా అధునాతన సౌకర్యాలతో కూడిన 500 ఎయిర్ కండిషన్డ్ వాహనాలను సీఎం శ్రీ వైయస్.జగన్ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో  ఉపముఖ్యమంత్రి(వైద్యఆరోగ్యశాఖ) ఆళ్ల కాళీకృష్ణశ్రీనివాస్(నాని), పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, దేవాదాయశాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, సివిల్ సప్లైస్ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్ పలువురు ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.
=============================================================================================

01-04-2022,

బెంజి సర్కిల్, విజయవాడ.

డాక్టర్ వైయస్సార్ తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్.

డాక్టర్ వైయస్సార్ తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవల్లో భాగంగా అధునాతన వసతులతో కూడిన 500 ఎయిర్ కండిషన్డ్ వాహనాలను బెంజి సర్కిల్‌లో జెండా ఊపి ప్రారంభించిన సీఎం శ్రీ వైయస్.జగన్.

తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ ఎయిర్ కండిషన్డ్ వాహనాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి

కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి(వైద్యఆరోగ్యశాఖ) ఆళ్ల కాళీకృష్ణశ్రీనివాస్(నాని), పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, దేవాదాయశాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, సివిల్ సప్లైస్ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్ పలువురు ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు.